క్లుప్తంగా

ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి



మాచారెడ్డి: హైదరాబాద్‌లో శనివారం నిర్వహించనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు బీజేపీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట బాల్‌రాజు కోరారు. శుక్రవారం ఆయన మాచారెడ్డిలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహాచారి, శ్రీనివాస్ గౌడ్, భరత్‌రెడ్డి, రాములు, రఘు పాల్గొన్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం



బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం, బోర్లం క్యాంపు రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి తీగలు అల్లుకొని ప్రమాదకరంగా ఉన్నా ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం లేదు. ట్రాన్స్‌కో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కామారెడ్డి రూరల్: ఫొటో గ్రాఫర్‌గా పని చేస్తున్న చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబానికి జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.61 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆసం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి హారాలే, నాయకులు భూపాల్ రెడ్డి, గుండా నవీన్ కుమార్, గోపి, పందిరి శ్రీనివాస్, శ్రీధర్, అంజి, నవీన్ రెడ్డి, చందు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీకి తరలిరండి



దోమకొండ: కామారెడ్డిలో ఈ నెల 15న నిర్వహించనున్న బహుజన పరివర్తన ర్యాలీకి తరలి రావాలని జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లపు అంజలి, నాయకులు నల్లపు శ్రీనివాస్, కానుగంటి శారద తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ



లింగంపేట: కామారెడ్డిలో నాల్గవ తరగతి చదువుతున్న మండలంలోని లింగంపల్లికి చెందిన ఎండీ అక్బరుద్దీన్ ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కరాటేలో ప్రతిభ చూపినందుకు సర్పంచ్ బండి రాజయ్య శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, గ్రామ పెద్దలు దుర్గయ్య, లింగం, రాజన్న, పోచయ్య, సాయిలు, పెంటయ్య, అంజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వృద్ధుడి మృతి


శంకర్ యాదవ్ (ఫైల్)

పిట్లం: మండలంలోని చిల్లర్గి గ్రామానికి చెందిన బోనగిరి శంకర్ యాదవ్ (70) గుండె పోటుతో శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఛాతిలో నొప్పి రావడంతో నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వెల్లడించారు.

ప్రజావ్యతిరేక విధానాలపై విస్తృత ప్రచారం

రుద్రూర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు పల్లెబాట పట్టనున్నట్లు సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. కోటగిరి మండల కేంద్రంలో శుక్రవారం బాన్సువాడ సెగ్మెంట్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి మే 14 వరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో యాత్ర ద్వారా ప్రజల వద్దకు వెళ్తామన్నారు. నాయకులు విఠల్ గౌడ్, ఓమయ్య, దుబాస్ రాములు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యం

- చికిత్స కోసం బాన్సువాడ ఆస్పత్రికి క్యూ
- రోజు రోజుకు పెరుగుతున్న ప్రసవాల సంఖ్య
- నిరంతరం సేవలందిస్తున్న డాక్టర్లు, సిబ్బంది

నెల	జనవరి	ఫిబ్రవరి	మార్చి
కాన్పుల సంఖ్య	330	265	327


బాన్సువాడలోని మాత శిశు సంరక్షణ ఆస్పత్రి


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలింతలు

బాన్సువాడ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ఉండటంతో చికిత్సపై పేదల్లో నమ్మకం పెరుగుతోంది. బాన్సువాడలో మాత, శిశు సంరక్షణ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడంతో బాన్సువాడ, జుక్కల్, నారాయణ్‌ఖేడ్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల నుంచే కాకుండా పక్కనున్న మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి గర్భిణులు చికిత్సతో పాటు కాన్పుల కోసం పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. దీంతో ప్రసవాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. గతంలో ప్రభుత్వ ఆస్పతుల్లో సరైన వసతులు, సిబ్బంది లేని కారణంగా చికిత్స కోసం అక్కడికి వెళ్లాలంటేనే భయపడేవారు. అయితే స్థానిక మాత శిశు ఆరోగ్యం కేంద్రంలో పని చేసే డాక్టర్లు, సిబ్బంది కలిసికట్టుగా అవసరమైన వైద్య సేవలు అందిస్తూ అందిరిచేత శెభాష్ అనిపించుకుంటున్నారు. ప్రతి నెల రికార్డు స్థాయిలో కాన్పులు చేస్తున్నారు. బాన్సువాడ మాత శిశు ఆరోగ్య కేంద్రానికి రోజూ వందల సంఖ్యలో గర్భిణులు నెలవారీ వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వస్తుండగా అదే స్థాయిలో కాన్పులు కూడా చేస్తున్నారు. స్థానిక ఎంసీహెచ్‌లో వంద పడకలు ఉన్నాయి. దీనికి తోడు చిన్నారుల కోసం అదనంగా మరో 30 పడకలు కేటాయించారు. 2022లో 2,855 మంది గర్భిణులకు కాన్పులు చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి ప్రతి నెల 300 మందికి పైగా గర్భిణులు కాన్పుల కోసం ఆస్పత్రిలో చేరుతున్నారు.

సేవలు బాగున్నాయి

బాన్సువాడ ఎంసీహెచ్‌లో సేవలు చాలా బాగున్నాయి. వారం కిందట కాన్పు కోసం ఆస్పత్రిలో చేరాను. సాధారణ ప్రసవం చేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది సేవలు మరువలేం. ప్రైవేటు ఆస్పత్రిల్లో కంటే సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయి.

–అనిత, బీర్కూర్

సమష్టి కృషి



ఆస్పత్రిలో పని చేస్తున్న సిబ్బంది సమష్టి కృషి వల్లే కాన్పుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఆస్పత్రిలో చేరే వారికి మెరుగైన వైద్య సేవలు అందించి సురక్షితంగా ఇళ్లకు పంపుతున్నాం.

–శ్రీనివాస్‌ప్రసాద్, సూపరింటెండెంట్, ఎంసీహెచ్, బాన్సువాడ

అన్యాయాన్ని ప్రశ్నించినందుకే అరెస్టు


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

లింగంపేట: రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తున్నందుకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌ను అరెస్టు చేశారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాపిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీలను ప్రజల్లోకి తీసుకెళ్లకుండా పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం అరెస్టులు చేయిస్తోందన్నారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వరకు పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు దత్తురాం, లింగారావు, మురళి, బొల్లారం సాయన్న పాల్గొన్నారు.

న్యాయమూర్తులకు సన్మానం


న్యాయమూర్తులను సన్మానిస్తున్న డీఎస్పీ

ఎల్లారెడ్డి: బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం పలువురు న్యాయమూర్తులను సన్మానించారు. ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి హారిక, హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ నాల్గవ అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జిగా పని చేస్తున్న ఎల్లారెడ్డికి చెందిన నామ సంతోష్, జూనియర్ సివిల్ జడ్జిగా ఇటీవల ఎంపికైన ఎల్లారెడ్డికి చెందిన పద్మ సాయిశ్రీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నామ శ్రీకాంత్, పద్మ పండరి, ఇమాన్యుయేల్, శ్రీనివాస్, డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్, వివిధ మండలాలకు చెందిన ఎస్సైలు గణేష్, శ్రీకాంత్, ఆంజనేయులు సన్మానించారు. కార్యక్రమంలో పీపీ వీరన్న, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్లాంటేషన్ పనుల్లో నిర్లక్ష్యం తగదు


తాండూర్‌లో పనులను పరిశీలిస్తున్న ఎఫ్‌డీవో

నాగిరెడ్డిపేట: ప్లాంటేషన్ పనులకు సంబంధించి నిర్లక్ష్యం తగదని ఏఫ్‌డీవో గోపాల్‌రావు హెచ్చరించారు. మండలంలోని తాండూరు శివారులో నూతన ప్లాంటేషన్ కోసం ఏర్పాటు చేస్తున్న గుంతలను శుక్రవారం ఆయన పరిశీలించారు. వచ్చే వర్షాకాలంలో తాండూర్ శివారులో ప్లాంటేషన్ కోసం 10 హెక్టార్ల స్థలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం మాల్తుమ్మెద శివారులో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. ఆయన వెంట సిబ్బంది వాసుదేవన్, రవికుమార్, భూపతి, నాగరాజు, నవీన్ ఉన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ


ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న దాతలు

బాన్సువాడ: ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బాన్సువాడ మాత శిశు సంరక్షణ ఆస్పత్రిలో నెహ్రూ యువ కేంద్రం, సేవా సంఘ్ ఫ్రేండ్స్ యూత్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నెహ్రూ యువకేంద్రం వలంటీర్ సునీల్‌రాథోడ్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ప్రపంచంలో అత్యంత ధనవంతులు అని పేర్కొన్నారు. స్వచ్ఛమైన ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు పి. సుధ, బాలకృష్ణరావు, మోహన్‌రెడ్డి, రతన్‌సింగ్, హెడ్‌నర్స్ శుభాయమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్

నస్రుల్లాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం స్థానిక రామాలయ కల్యాణ మండపంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ నేతల ఆత్మీయ సమేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల మధ్య ఉన్న చిన్న చిన్న బేదాభిప్రాయాలను వదలి కలిసికట్టుగా పని చేసి వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం కోసం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ మాజీద్ ఖాన్, నాయకులు ప్రతాప్, ఖలీల్, కంది మల్లేష్, లక్ష్మినారాయణ గౌడ్, రాము, మైశా గౌడ్, ఇల్లెందుల సాయాగౌడ్, మోసీన్, నర్సింలు గౌడ్, రాధకృష్ణ, చంద్ర శేఖర్ గౌడ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉద్యోగార్థుల కోసం మధ్యాహ్న భోజనం



కామారెడ్డి అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల ఎంపిక కోసం చదువుకునేందుకు జిల్లా గ్రంథాలయానికి వచ్చే వారి కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి.రాజేశ్వర్ కోరారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన భోజనం వడ్డించారు. చదువుకునే వారి కోసం ఏసీ సౌకర్యంతో పాటు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడులు జలందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

రాజంపేట: పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుంచి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. ఉత్సాహం ఉన్న మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో టీమ్‌ల వారీగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

పల్లెల్లో బలగం చిత్ర ప్రదర్శన


రాజంపేటలో సినిమాను తిలకిస్తున్న గ్రామస్తులు


నిజాంసాగర్‌లో..

రాజంపేట: మండల కేంద్రంలో శుక్రవారం 'బలగం' సినిమాను దాతల సహకారంతో ప్రదర్శించారు. సినిమాను తిలకించేందుకు స్థానికులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

నిజాంసాగర్: మండలంలోని నర్వ గ్రామ పంచాయతీ వద్ద బలగం చిత్రాన్ని సర్పంచ్ సంగమణి రాములు ఆధ్వర్యంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, గున్కుల్ సొసైటీ వైస్ చైర్మన్ నర్సింలు పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రై డే


ఎల్లారెడ్డి సీఎస్‌ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు

జిల్లా వ్యాప్తంగా పలు చర్చిల్లో ప్రార్థనలు

సాక్షి, నెట్‌వర్క్: గుడ్ ఫ్రై డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. కామారెడ్డి పట్టణంలోని సీఎస్‌ఐ, బెతెస్తా, సెంట్ పీటర్, హరిజనవాడ, గోదాంరోడ్, అశోక్‌నగర్‌కాలనీ, బీర్కూర్, నిజాంసాగర్ మండల కేంద్రంతో పాటు అచ్చంపేట, మాగి, ఆరేడ్, వెల్గనూర్, మంగ్లూర్, మల్లూర్, జక్కాపూర్, ఒడ్డేపల్లి, మాగి, గోర్గల్, మహమ్మద్‌నగర్, కొమలంచ, గాలీపూర్, ముగ్దుంపూర్, సింగితం, ఎల్లారెడ్డి పట్టణంలోని సీఎస్‌ఐ, దోమకొండలోని బెతెల్ ఇ మ్మానియేల్ చర్చిలో పాస్టర్లు సందేశాన్ని ఇచ్చారు. కరుణామయుడైన ఏసు ప్రభువు మాన వాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం.. ఇవన్నీ తన జీవితం, బోధనల ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలు అని వారు పేర్కొన్నారు.


కామారెడ్డిలో ప్రార్థనలు చేస్తూ..


దోమకొండలో..

ఆధ్యాత్మికం

■ ముగిసిన బ్రహ్మోత్సవాలు



రామారెడ్డి: శ్రీ సీతారామచంద్రస్వామి, పార్వతీ పరమేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఏకాంత సేవతో ముగిశాయి. ఉగాది పండుగ రోజు ఉత్సవాలు ప్రారంభించారు. సర్పంచ్ సంజీవ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఉస్కె సాయిలు, ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

■ వైభవంగా శివపార్వతుల కల్యాణం

నిజాంసాగర్: మండల కేంద్రంలోని చంద్రమౌళీశ్వరాలయంలో శుక్రవారం శివ, పార్వతుల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకు వచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రెడ్డిశెట్టి రాము, బాస్కర్, అశోక్, ప్రవీణ్, కాశీనాథ్, గంగయ్య, వీరేశం పాల్గొన్నారు.

■ ఘనంగా గజ్జలమ్మ జాతర

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండల కేంద్రంలో గజ్జలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల బండ్లను ఆలయం చుట్టూ ఊరేగించారు.

■ గాలీపూర్‌లో రథోత్సవం



నిజాంసాగర్: మండలంలోని గాలీపూర్ గ్రామంలో గురువారం రాత్రి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా రథాన్ని వీధుల్లో ఊరేగించినట్లు సర్పంచ్ లక్ష్మారెడ్డి తెలిపారు.

■ బారడి పోచమ్మకు బోనాలు

మద్నూర్: మండల కేంద్రంలోని బారడి పోచమ్మకు భక్తులు బోనాలు సమర్పించారు. రైతులు, మహిళలు బోనాలతో వీధుల గుండా ఆలయం వరకు ఊరేగింపుగా వచ్చారు.

■ నల్లపోచమ్మ ఉత్సవాలు

నిజాంసాగర్: మండలంలోని బూర్గుల్ గ్రామంలో నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లను ముస్తాబు చేసి ఆలయం చుట్టూ ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గజ్జెల జీవన్, రాములు, మనీశ్ రెడ్డి, అబ్బల్, బల్‌రాం, హైమద్, సాయాగౌడ్, శేఖర్, అంజయ్య పాల్గొన్నారు.

■ సామూహిక కుంకుమ పూజలు



కామారెడ్డి అర్బన్: సీతారామ కల్యాణ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం సాయంత్రం శ్రీలక్ష్మి సహస్రనామాల సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

■ ఆకట్టుకున్న ప్రదర్శనలు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి రైల్వే స్టేషన్ శ్రీ సీతారామ 62వ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి శ్రీకళాభారతి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నిర్వహకురాలు శైలజ, డాక్టర్ సౌదామిని, దీపక తదితరులు పాల్గొన్నారు.

■ ముగిసిన అఖండ హరినామ సప్తాహం



పెద్దకొడప్‌గల్: మండలంలోని అంజని గ్రామంలో విఠల్ మహరాజ్ ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు నిర్వహించిన అఖండ హరినామ సప్తాహ కార్యక్రమం ముగిసింది.

దళారులకు విక్రయించి నష్టపోవద్దు

- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి


ధాన్యం కొనుగోలును పరిశీలిస్తున్న స్పీకర్

వర్ని: రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచించారు. పాతవర్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర చెల్లిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు సాయిబాబా, కనకారెడ్డి, కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గోపాల్, నాయకులు వీర్రాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఎమ్మెల్యే ల్యాప్‌టాప్ వితరణ


విద్యార్థిని అమృతకు ల్యాప్‌టాప్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సురేందర్

లింగంపేట: మండలంలోని నల్లమడుగు పెద్ద తండాకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని దేవసోత్ అమృతకు శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ల్యాప్‌టాప్ వితరణ చేశారు. కుటుంబం ఆర్థిక పరిస్థితుల కారణంగా ల్యాప్‌టాప్ కొనుగోలు చేసే పరిస్థితి లేదనే విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సురేందర్ ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేసి విద్యార్థిని ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రమేశ్, సిద్దారెడ్డి, దేవేందర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, ఫతియొద్దిన్, నహీం, లక్ష్మన్, శ్రీకాంత్, నర్సింలు, నరేష్, ముదాం సాయిలు, గన్నూనాయక్ పాల్గొన్నారు.